ఘనంగా కృష్ణాష్టమి

శ్రీ కృష్ణాష్టమి వేడుకలను బుధవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలు పాఠశాలల్లో విద్యార్థినులు గోపిక, యశోదగా.. బాలురు కృష్ణుడి వేషధారణలో అలరించారు. సిద్దిపేట పట్టణంలోని సుందర సత్సంగంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



గజ్వేల్: ఆవాలతో కృష్ణుడి రూపాన్ని చిత్రించిన రామకోటి రామరాజు



సిద్దిపేట: గోపిక వేషధారణలో చిన్నారి



హుస్నాబాద్‌లో..



దుబ్బాక: కృష్ణుడు, గోపిక వేషధారణలో విద్యార్థులు



వర్గల్(గజ్వేల్): నెంటూరు స్కూల్‌లో..



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సుందరసత్సంగంలో భక్తుల పూజలు

క్లుప్తంగా

'దళిత బంధు'పై ఆందోళన



గ్రామ పంచాయతీ ఎదుట ఆందోళన చేస్తున్న మహిళలు

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని మర్రి ముచ్చాలలో దళిత బంధు పథకంలో అర్హులను దొంగచాటుగా ఎంపిక చేస్తున్నారని దళిత మహిళలు బుధవారం గ్రామ పంచాయతీ ఎదుట ఆందోళన చేపట్టారు. గ్రామ సభ ఏర్పాటు చేసి అర్హులను ఎంపిక చేయాలని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులను కోరారు. అర్హులకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

నేడు డయల్ యువర్ డీఎం

గజ్వేల్‌రూరల్: ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బుధవారం జీపీపీ (గజ్వేల్-ప్రజ్ఞాపూర్) ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ పేర్కొన్నారు. గురువారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు నిర్వహించే కార్యక్రమంలో 9959226270 నంబర్‌కు ఫోన్ చేసి ప్రయాణికులు తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచించారు.

కరపత్రం ఆవిష్కరణ



సిద్దిపేటకమాన్: పెందోట బాల సాహిత్య పురస్కారాలు, పుస్తకాల ఆవిష్కరణ ఉత్సవ కరపత్రాన్ని బుధవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో కవులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈసారి రాంచంద్రమూర్తి, పరశురాం, శైలజ, గంగాధర్, విశ్వనాథ్, శ్రీలత, చంద్రశేఖర్‌కు పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు. ఈనెల 9న సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మేలుకొలుపు, బాలసాహిత్య సృజనకారుల పరిచయం, మానవ చిగురులు అనే మూడు పుస్తకాలు ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, పరశురాములు, లింగం, శ్రీనివాస్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

హుస్నాబాద్: మున్సిపల్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులకు నూతన ఓటర్ నమోదుపై ఆర్డీఓ బెన్ షాలెమ్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. ప్రతి బూత్ లెవల్ పరిధిలో అన్ని ఇళ్లలో, పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాలలోని ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదై ఉండాలన్నారు. 18 నుంచి 19 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకునే విధంగా చూడాలని ఆర్డీఓ ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, ఎలక్షన్ డీటీ అశోక్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నివర్గాల అభివృద్ధికి కృషి

గజ్వేల్‌రూరల్: అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ మల్కనగారి రజనీకాంత్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ.. అంతరించిపోతున్న కులవృత్తులకు చేయూతను అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో వడ్డేపల్లి సత్యనారాయణ, నాగేష్, శంకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నాలాల వద్ద జాగ్రత్తగా ఉండాలి

చేర్యాల(సిద్దిపేట): భారీ వర్షాలతో పట్టణ పరిధిలోని ఓపెన్ నాలాల వద్ద ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. నాలాల పరిసరాల వద్దకు వెళ్లకూడదని, చిన్న పిల్లలను సైతం వెళ్లనీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉంటున్న వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని పేర్కొన్నారు.

స్థలం కేటాయించాలని మంత్రికి వినతి

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలో గౌడ నిత్యాన్నదాన సత్రానికి స్థలం కేటాయించాలని కోరుతూ మంత్రి హరీశ్‌రావును హైదరాబాద్‌లోని తన నివాసంలో మండల గౌడ సంఘం నాయకులు బుధవారం కలిశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు స్థలం కేటాయించాలని ఫోన్‌లో ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముత్యం నర్సింహులు గౌడ్, మెరుగు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

'ఆ అధికారులు మాకొద్దు'

మద్దూరు మండల సమావేశంలో సభ్యుల తీర్మానం

మద్దూరు(హుస్నాబాద్): సస్పెండ్‌లో ఉన్న అధికారులను మద్దూరు మండలానికి కేటాయించవద్దని బుధవారం మండల సభలో సభ్యులు తీర్మానం చేశారు. చేర్యాలలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బాబురావు ఇక్కడ విధులు నిర్వర్తించవద్దని స్పష్టం చేశారు. సర్వసభ్య సమావేశంలో ముందుగా మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చించారు. వ్యవసాయ శాఖ ఏఈఓ రాకేష్ ప్రగతి నివేదికను వివరించారు. ఆయిల్‌పామ్ సాగులో మొక్కలు ఎదగకపోతే వాటి స్థానంలో కొత్త వి ఇవ్వడం లేదని ధర్మారం సర్పంచ్ రవీందర్ రెడ్డి ప్రస్తావించారు. కొత్త రేషన్‌కార్డులపై సోషల్ మీడియాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని మద్దూరు, దూల్మిట్ట తహసీల్దార్లు అనంతరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. కల్యాణలక్ష్మికి దరఖాస్తు చేసుకొని రెండేళ్లు అవుతున్నా ఇప్పటివరకు డబ్బులు రాలేదని కమలాయపల్లి సర్పంచ్ వాపోయారు. అలాగే పలు సమస్యలపై సభ్యులు సమావేశంలో నిలదీశారు. అనంతరం ఎంపీపీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గతంలో పోలీసుల పహారాలో మండల సభలు నిర్వహించే వారిని, నేడు అలాంటి పరిస్థితి లేదన్నారు. గత ఎంపీపీ హయాంలో జరిగిన వాటిని దృష్టిలో ఉంచుకొని నాపై అవినీతి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఖర్చయ్యే ప్రతి రూపాయి లెక్కతో ఎవరూ అడిగిన చూపిస్తామన్నారు. అవినీతి జరిగినట్టు చూపిస్తే రాజీనామాకు సిద్ధమని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, వివిధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

ఉపాధ్యాయులు.. సమాజ నిర్దేశకులు

జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ


సిద్దిపేటజోన్: ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. బుధవారం టీటీసీ భవన్‌లో సిద్దిపేట అర్బన్, నారాయణరావుపేట మండలాల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమాజంలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేసుకోవడంతో పాటు నాణ్యమైన విద్యను అందించి సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ యాదవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు సహకారం

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ పేర్కొన్నారు. బెజ్జంకి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని 106 మంది మహిళలకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో బెజ్జంకి ఎంపీపీ లింగాల నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఏఎంసీ చైర్మన్ చంద్రకళ, సర్పంచ్ మంజుల, క్లబ్ జిల్లా గవర్నర్ రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ధ్యేయం

హుస్నాబాద్: మున్సిపాలిటీలోని 17వ వార్డులో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న కార్మిక తాపీ సంఘ భవనం నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే సతీష్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

'ఆరోపణలు నిరూపించండి'

కొమురవెల్లి ఆలయ చైర్మన్ భిక్షపతి

కొమురవెల్లి(సిద్దిపేట): సీపీఎం నాయకులు చేసిన ఆరోపణలు నిరూపించకపోతే తగిన బుద్ధి చెబుతామని కొమురవెల్లి మల్లన్న ఆలయ చైర్మన్ గీస భిక్షపతి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి తనపై చేసిన ఆరోపణలను ఖండించారు. పులిహోర ప్యాకెట్లు దొంగచాటుగా తీసుకోవాల్సిన అవసరం తనకు లేదన్నారు. కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి చందాల పేరుతో సీపీఎం నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే ఆలయంలో జరుగుతున్న అక్రమాలను వెలికితీయాలని సవాల్ విసిరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని అంతక్కపేట, కట్కూర్, జనగామ తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం ఏసీపీ వాసాల సతీష్ సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నామన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాల స్థితిగతులను పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఆయనతో ఎస్సై వివేక్ ఉన్నారు.

కేజీబీవీలో చేర్పించండి

మద్దూరు(హుస్నాబాద్): దూల్మిట్ట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కేజీబీవీలోలో నిరుపేద బాలికలను చేర్పించాలని పాఠశాల ఇన్‌చార్జి ఎస్ఓ స్వప్న కోరారు. బుధవారం దూల్మిట్టలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోతురాజు మధు, పంచాయతీ కార్యదర్శి రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఐఓసీ పనులు పూర్తి చేయాలి



పనులను పరిశీలిస్తున్న ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): సమీకృత భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి సూచించారు. బుధవారం నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. ఈనెల 20లోపు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేషంగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు యాదవరెడ్డి, నరేష్, చంద్రశేఖర్, ఎంపీటీసీ కిరణ్, నాయకులు పాల్గొన్నారు.

స్తంభించిన రాకపోకలు

నంగునూరు(సిద్దిపేట): వర్షాలకు మోయతుమ్మెద వాగు ఉధృతి పెరగడంతో వాగుపై నిర్మించిన చెక్ డ్యాంలు మత్తడి దూకుతున్నాయి. అక్కెనపల్లి బస్వాపూర్ గ్రామాల మధ్యలో నిర్మించిన చెక్‌డ్యాం కాజ్‌వే పైనుంచి నీరు ప్రవహించడంతో రాజగోపాల్‌పేట ఎస్ఐ మోహన్‌రెడ్డి వాగును సందర్శించి రెండు వైపులా రోడ్డును మూసివేయించారు. అలాగే దర్గపల్లి వద్ద కొత్తగా నిర్మిస్తున్న బ్రిడ్జి కింది నుంచి నీటి ప్రవాహం పెరగడంతో సికింద్లాపూర్ మధ్యలో రోడ్డును మూసివేశారు. వాగు పరివాహక ప్రాంతంలో ప్రయాణించే వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ మోహన్‌రెడ్డి సూచించారు.



రోడ్డును మూసివేసిన పోలీసులు

విద్యార్థుల ఆందోళన

చేర్యాల(సిద్దిపేట): తాము అడ్మిషన్ తీసుకున్న కళాశాలలోనే తరగతులు నిర్వహించాలని కోరుతూ పలువురు విద్యార్థులు బుధవారం పట్టణంలోని సుమిత్ర కళాశాల ఎదుట ఆందోళనకు దిగారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణ కేంద్రంలోని సాధన, సుమిత్ర, విజేత జూనియర్ కళాశాలల యాజమాన్యాలు కుమ్మక్కై మూడు కళాశాలల విద్యార్థులకు ఒకే చోట తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. తాము అడ్మిషన్ తీసుకున్న కళాశాలలోనే తరగతులు నిర్వహించాలని కోరారు. ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ.. కళాశాలల్లో అడ్మిషన్లు లేని కారణంగా మూడింటిని ఒక చోట మెర్జ్ చేసిన మాట వాస్తవమేనని, కొందరు విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్న కళాశాల కాకుండా మరో కళాశాలలో చదివేందుకు సుముఖంగా లేరని.. వారికి సర్టిఫికెట్లు తిరిగి ఇచ్చేస్తామని చెప్పారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న యాజమాన్యం

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



బాధితుడికి ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంగా మారిందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నర్సాయపల్లికి చెందిన సైదీశ్వర్‌కు ఎల్ఓసీని అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైద్య ఖర్చులు భరించలేని నిరుపేదలు తనను సంప్రదిస్తే ప్రభుత్వం నుంచి ఎల్ఓసి మంజూరుకు కృషి చేస్తానన్నారు. అనంతరం బైరాన్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాజమల్లయ్య కుమారుడు మణిదీప్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలత మల్లేశం, మద్దూరు, దూల్మిట్ట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేక సంతోష్‌కుమార్, మంద యాదగిరి, పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

హుస్నాబాద్: హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి బుధవారం సీఐ కిరణ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపొవద్దన్నారు. ప్రతి రోజు వాహనాల తనిఖీ చేపడుతున్నామని.. ప్రజల్లో మార్పు తెచ్చేందుకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం వారిని కోర్టుకు పంపించారు. కార్యక్రమంలో ఎస్సై మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

చిన్నకోడూరు(సిద్దిపేట): వాహనదారుల్లో మార్పు వస్తేనే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని సిద్దిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోనెపల్లి ఉన్నత పాఠశాలలో మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు.



హుస్నాబాద్: వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ కిరణ్

సంక్షిప్త వార్తలు

◆ **నేటి నుంచి గణిత విజ్ఞాన మేళా**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిశుమందిర్‌లో గురు, శుక్రవారం గణిత విజ్ఞాన మేళా నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానాచార్యులు నరేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మేళాలో కరీంనగర్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల జిల్లాల్లో చదువుతున్న విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు.

◆ **గ్రామాల అభివృద్ధికి పెద్దపీట**

కోహెడరూరల్(హుస్నాబాద్): సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ గాజుల రమేష్ అన్నారు. మండలంలోని కూరెల్లలో బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.4.5 కోట్ల నిధులు మంజూరు కాగా బుధవారం రోడ్డును పరిశీలించారు.

◆ **గొడుగుల పంపిణీ**

నంగునూరు(సిద్దిపేట): మంత్రి హరీశ్‌రావు సహకారంతో గ్రామాల్లో కూరగాయలు అమ్ముతున్న చిరు వ్యాపారులకు బుధవారం మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి గొడుగులు పంపిణీ చేశారు.

◆ **క్షీరాభిషేకం**

చిన్నకోడూరు(సిద్దిపేట): వీఓఏలకు ప్రభుత్వం వేతనాలు పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం వీఓఏలు చిన్నకోడూరులో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం మహిపాల్, సీసీలు శ్రీనివాస్‌రెడ్డి, కొమురయ్య, సేనాపతి, వీఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

◆ **గొర్రెలను పంపిణీ చేయండి**

బెజ్జంకి(సిద్దిపేట): గొర్రెల యూనిట్ల కోసం డబ్బులు, డీడీలు తీసిన గొల్ల, కురుమలకు వెంటనే గొర్రెలను మంజూరు చేయాలని బుధవారం బీఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెద్దాల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.

◆ **గంగపుత్రులకు అవకాశం కల్పించాలి**

సిద్దిపేటకమాన్: వచ్చే శాసనసభ ఎన్నికల్లో గంగపుత్రులకు అవకాశం కల్పించాలని గంగపుత్ర సంఘం నాయకులు కోరారు. జిల్లా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం సమావేశం నిర్వహించారు. అలాగే జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్ష, డైరెక్టర్ పదవుల ఎంపికపై చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజ్యం, వేణుగోపాల్, నర్సయ పాల్గొన్నారు.

◆ **ఆర్థిక సహాయం**

కొండపాక(గజ్వేల్): మండంలోని దుద్దెడకు చెందిన బసవరాజు యాదగిరి చిన్న కూతురు రేణుక వివాహానికి భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ సహకారంతో బుధవారం సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మహాదేవ్‌గౌడ్ రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

◆ **క్రమం తప్పకుండా కిస్తీలు చెల్లించాలి**

హుస్నాబాద్: బ్యాంక్ రుణం తీసుకున్న వీధి వ్యాపారులు క్రమం తప్పకుండా కిస్తీలు చెల్లించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బాబా వాహెబ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో బుధవారం పట్టణ ప్రగతి స్వనిధి సే సమృద్ధి క్యాంపు నిర్వహించారు.

◆ **'డబుల్' ఇళ్ల కోసం వినతి**

దుబ్బాక: పట్టణంలోని మార్కెట్ యార్డులో హమాలీలుగా పనిచేస్తున్న 40 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇప్పించాలని దుబ్బాక తహసీల్దార్ జయంత్‌కు బుధవారం వినతిపత్రం అందించారు.

◆ **మొక్కల పెంపకం**

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం కిషన్ నగర్‌లోని ఐఓసీ కార్యాలయం రోడ్డుకు రెండు వైపుల అటవీశాఖ అధికారులు బుధవారం మొక్కలు నాటించారు. త్వరలో ఐఓసీ భవన సముదాయలను ప్రారంభానికి సిద్ధం చేయడంతో అధికారులు నిత్యం అక్కడే ఉండి పనులు చేయిస్తున్నారు.

◆ **బీడీ కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలి**

మిరుదొడ్డి(దుబ్బాక): అర్హులైన బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు మద్దెల అంజయ్య డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం బీడీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఆందోళన చేపట్టారు. అనంతరం ఎంపీడీఓ రాజిరెడ్డికి వినతి పత్రం అందించారు.

◆ **నిత్యావసర ధరలు తగ్గించండి**

చేర్యాల(సిద్దిపేట): రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు వెంటనే తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట్‌మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రాజేశ్వర్‌రావుకు అందించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నాగరాజు, నాయకులు నర్సిరెడ్డి, శ్రీహరి, మల్లేశం, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, కరీం, తదితరులు పాల్గొన్నారు.

◆ **బీజేపీ టికెట్ కోసం దరఖాస్తు**

కొండపాక(గజ్వేల్)/మద్దూరు(హుస్నాబాద్): గజ్వేల్ బీజేపీ అసెంబ్లీ టికెట్ కేటాయించాలని కోరుతూ మండలంలోని ఆరెపల్లికి చెందిన నలగామ శ్రీనివాస్ బుధవారం హైదారాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో దరఖాస్తు అందజేశారు. అలాగే జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్‌కు చెందిన సిద్దిపేట జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు డాక్టర్ బొంగొని సురేష్‌గౌడ్ దరఖాస్తు సమర్పించారు.

◆ **బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయొద్దు**

సిద్దిపేటజోన్: స్వచ్ఛ సిద్దిపేటలో భాగంగా ప్రతి ఒక్కరూ ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమిషనర్ సంపత్ సూచించారు. బుధవారం సాయంత్రం అన్ని విభాగాల సిబ్బందికి ఆరు బయట చెత్తను పడేయకు, పడేయనీయకు (ఫేకో మత్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛ సిద్దిపేట కోసం మంత్రి హరీశ్‌రావు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

◆ **సన్మానం**

మిరుదొడ్డి(దుబ్బాక): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ను బుధవారం కళాశాల లెక్చరర్లు అభినందించి సన్మానించారు. అవార్డుతో పాటు తనకు వచ్చిన రూ. 10 వేల నగదు పురస్కారాన్ని కళాశాల అభివృద్ధికి కేటాయిస్తున్నట్లు తెలిపారు.

వర్గల్‌లో..

వర్గల్(గజ్వేల్): వర్గల్ జ్యోతిబాపూలే మహిళా గురుకుల డిగ్రీ కళాశాల బయో కెమిస్ట్రీ అధ్యాపకురాలు ఉషను రాష్ట్ర ఉత్తమ అధ్యాపకురాలి పురస్కారం వరించింది. ఉపాధ్యాయ దినోత్సవం రోజున అవార్డును అందుకున్న ఆమెను బుధవారం కళాశాలలో ఘనంగా సన్మానించారు.